క్లుప్తంగా

విశ్వ సృష్టికర్త భగవాన్ విశ్వకర్మ



శ్రీ కాళికా కమటేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని అర్బన్: విశ్వ సృష్టికర్త భగవాన్ విశ్వకర్మ అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళవారం షరాఫ్ బజార్‌లోని శ్రీ కాళికా కమటేశ్వరస్వామి ఆలయంలో విశ్వకర్మ కులబాంధవుల ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ జయంతి ఉత్సవంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ అయ్యనాచారి, బీజేపీ సీనియర్ నాయకులు కె.జనార్దన్ ఆచారి, విశ్వబ్రాహ్మణ యువక మండలాధ్యక్షులు వడ్ల వీరేష్ ఆచారి, సంఘ సభ్యులు శివ, కె.రామాచారి, మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీదేవి, ఉపాధ్యక్షులు ఉమ పాల్గొన్నారు.

వరదబాధితులకు చేయూత



వరద బాధితులకు పంపేందుకు సిద్ధం చేసిన నిత్యావసర సరుకులు, వస్త్రాలు, బెడ్‌షీట్స్

ఎమ్మిగనూరుటౌన్: విజయవాడ వరదబాధితులకు చేయూత నిచ్చేందుకు ఆర్యవైశ్య సంఘం శ్రీకారం చుట్టింది. రూ.లక్ష విలువైన నిత్యావసర సరుకులు, వస్త్రాలు, బెడ్‌షీట్స్ తదితర సామగ్రిని వరద బాధితుల కోసం మంగళవారం విజయవాడకు పంపారు. ఈ సందర్భంగా మల్లెల గ్రూప్స్ అధినేత మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, ప్రవీణ్, కోశాధికారి నాగ కుమార్, సభ్యులు గిరి, రఘు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ఎమ్మిగనూరుటౌన్: పట్టణంలోని లక్ష్మీపేటలో పారిశుద్ధ్య పనులను మంగళవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి పరిశీలించారు. ఆ వీధిలోని మెయిన్ డ్రైన్‌లో పూడిక తీతపై సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

వంటల్లో నాణ్యత అవసరం

కౌతాళం: మధ్యాహ్న భోజనంలో నాణ్యత అవసరమని ఎంఈఓ శోభరాణి అన్నారు. వంట ఏజెన్సీ మహిళలకు సాంబర్‌బాత్, లెమన్‌రైస్, పులిహోర తయారీపై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక కస్తూర్బా పాఠశాలలో ప్రారంభించారు.

విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ



ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరురూరల్: మండల పరిధిలోని మాసుమాన్‌దొడ్డి గ్రామానికి చెందిన మాలసాని అనిల్‌కుమార్ తల్లి లక్ష్మీదేవమ్మ జ్ఞాపకార్థం మంగళవారం ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు భోజనం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శాంతిరాజు విద్యార్థుల తరుపున దాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దీప్తి రాము, హాలహర్వి భీమేష్‌చౌదరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కౌతాళం సర్పంచ్‌కు మాతృవియోగం



ఆదెమ్మ భౌతికాయంపై పూలమాల వేస్తున్న ప్రదీప్‌రెడ్డి

కౌతాళం: కౌతాళం సర్పంచ్ పాల్‌దినకర్ తల్లి ఆదెమ్మ (70)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు ప్రదీప్‌రెడ్డి ఆదెమ్మ భౌతికకాయంపై పూలమాల పట్టి నివాళులర్పించారు. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సర్పంచ్ పాల్‌దినకర్‌కు ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కన్వీనర్ ప్రహల్లదచారి, కోఆప్షన్ మెంబర్ మాబుసాబు, పీఏ వెంకట్రామిరెడ్డి, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, ఉప సర్పంచ్ సక్రితిక్కయ్య తదితరులు ఉన్నారు.

పరామర్శ

కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ముస్లిం మైనారిటీ నాయకుడు రాజ్‌అహ్మద్‌ను ప్రదీప్‌రెడ్డి ఇంటికి వెళ్లి మంగళవారం పరామర్శించారు. పార్టీ ఎల్లప్పుడు కుటుంబానికి అండుబాటులో ఉంటుందన్నారు.

నేటి నుంచి ఎరిగేరిలో క్రీడలు

కౌతాళం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, అండర్ 17 మండలస్థాయి క్రీడా పోటీలను బుధవారం నుంచి నిర్వహిస్తున్నట్లు ఎరిగేరి జిల్లా పరిషత్ పాఠశాల హెచ్‌ఎం రమేష్‌నాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రతిభ చూపిన క్రీడాకారులకు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేస్తా రన్నారు. మండలంలోని అన్ని యాజమాన్య పా ఠశాలలు పాల్గొనవచ్చు అని తెలిపారు. 18న బాలురు, 19న బాలికలకు పోటీలు ఉంటాయన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

- వైఎస్సార్‌సీపీ హయాంలో రైతు భరోసా సాయం
- రైతులను పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం
- గోనెగండ్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి
- వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు ఇన్‌చార్జ్ బుట్టా రేణుక



హెచ్. కైరవాడిలో రైతు సుంకన్న పొలంలో దెబ్బతిన్న వేరుశనగ పంటను పరిశీలిస్తున్న బుట్టా రేణుక

గోనెగండ్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు దెబ్బతిని నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారం చెల్లించి ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బుట్టా రేణుక డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె మండల వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి మండలంలోని వేముగోడు, హెచ్.కైరవాడి గ్రామాల్లో వర్షానికి దెబ్బతిన్న పత్తి, వేరుశనగ, టమోట పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బుట్టా రేణుక మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వర్షాలు కురిసి పంటలు దెబ్బతినడంతో రైతులు నష్టపోయారన్నారు. నియోజకవర్గంలో సాగుచేసిన ప్రతి పంటకు పంట బీమా వర్తింపజేసి రైతులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించి నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. ప్రకృతి వైపరీత్యం వలన పంటలు దెబ్బతిన్నప్పుడు రైతులను ప్రభుత్వామే ఆదుకోవాలని, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఖరీఫ్ సీజన్ ఆరంభలోనే పెట్టుబడి సాయం కింద ప్రతి రైతుకు రైతు భరోసా నగదును రైతు ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన హామీ సుఖీభవ పథకాన్ని నిరుగార్చడమే గాక పంట నష్టపోయిన రైతుకు పరిహారం కూడా చెల్లించలేదన్నారు. గోనెగండ్ల మండలంలో కురిసిన వర్షాలకు చాలా పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని, మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెలుతున్నట్లు చెప్పారు. అలాగే వర్షానికి తడిసిన వేరుశనగ తదితర పంట ఉత్పత్తులను మద్దతు ధరకు ప్రభుత్వామే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా శివనీలకంఠ, మాజీ ఎంపీపీ. కృష్ణారెడ్డి, అలువాల ప్రమోద్ కుమార్ రెడ్డి, బందెనవాజ్, కాశీరెడ్డి, ఎస్‌బీ మన్సూర్, మురళీ నాయుడు, దొరబాబు, గోవింద్, గడ్డం నారాయణ రెడ్డి, పెద్దిరెడ్డి, శ్రీరామ్ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వారికి పరామర్శ



బొజ్జన్నను పరామర్శిస్తున్న బుట్టా రేణుక

మండల పరిధిలోని వేముగోడు గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని మంగళవారం వైఎస్సార్‌సీపీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ బుట్టా రేణుక పరామర్శించారు. వేముగోడు గ్రామానికి చెందిన మధు శేఖర్, బొజ్జన్న, మా బాషా, రవి ఇటీవల వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డారు. బుట్టా రేణుక గ్రామంలోని వారి నివాసాలకు వెళ్లి జరిగిన సంఘటన గూర్చి అడిగి వారిని పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు బుట్టా శివ నీలకంఠ, కృష్ణారెడ్డి, బందేనవాజ్, మన్సూర్, మురళీ నాయుడు తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కరించాలి



రికార్డులను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్

ఆదోని రూరల్/పెద్దకడబూరు: ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఆదేశించారు. మంగళవారం పెద్దకడబూరు తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అనంతరం మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలస్థాయిలో ప్రతి అధికారి ప్రతి గ్రామాన్ని సందర్శించి గ్రామాల్లో ఉన్న సమస్యను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ శ్రీనాథ్, ఎంపీడీఓ జనార్దన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాయికుమార్, పంచాయతీరాజ్ ఏఈ మల్లయ్య పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

అతివృష్టి, అనావృష్టితో సర్వం కోల్పోయిన రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి తిక్కన్న, రైతు సంఘం జిల్లా నాయకుడు పరమేష్ కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దారు కార్యాలయానికి విచ్చేసిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యం బాటిళ్లతో సీఐ మంజునాథ్, ఎస్‌ఐ చంద్రమోహన్

కోసిగి: కర్ణాటక మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు సీఐ మంజునాథ్, ఎస్‌ఐ చంద్రమోహన్ తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిందితుల అరెస్టును చూపించారు. వారు మాట్లాడుతూ రాబడిన సమాచారం మేరకు మండలంలోని నదీ తీర గ్రామాల్లో పర్యటిస్తుండగా తుంబిగనూరు గ్రామానికి చెందిన హనుమేష్, గోవిందుడుల నుంచి సాతనూరు పంప్ హౌస్ వద్ద 16 బాక్స్‌లలో 1,536 ఒరిజనల్ చాయిస్ టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితులను అదుపులో తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ఇందులో ఏఎస్‌ఐ నాగరాజు, కానిస్టేబుల్ తిప్పన్నలు ఉన్నారు.

మంత్రాలయం : మండల పరిధిలోని మాధవరం తండా శివారులో గ్రామంలో పర్యటిస్తుండగా అక్రమ మద్యం తరలిస్తు ఇద్దరు వ్యక్తులు పట్టుబడినట్లు ఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మాధవరం తండా రోడ్డులోని కోళ్ల ఫామ్ వద్ద నుంచి కోసిగి మండలం డి.బెళగల్ గ్రామానికి చెందిన ఈడిగ శివకుమార్, బంగారు బాబు పల్సర్ బైక్ పై 480 ఒరిజనల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్లు తరలిస్తుండగా పట్టుకున్నామన్నారు. బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ తరలించినట్లు తెలిపారు. దాడుల్లో పోలీస్ సిబ్బంది భాస్కర్, వీరేషులు ఉన్నారు.

ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



విద్యార్థులకు మాత్రలు వేస్తున్న ఆశా వర్కర్

ఆదోని సెంట్రల్: పట్టణంలోని ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఏఎన్‌ఎం లక్ష్మీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మన శరీరంలో ఉన్న ఎలిక పాములు, నులిపురుగులు, కొంకెర పురుగుల నివారణకు ఈ మాత్రలు పని చేస్తాయన్నారు. ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత వేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్లు జోనాథన్ వీక్లిఫ్, ఉమాదేవి ఆశా వర్కర్లు భారతి, మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో విద్యార్థులకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కంబలదిన్ని గ్రామంలో హెచ్‌ఎం నజీర్‌బాషా, సీహెచ్‌ఓ రేవతి నులిపురుగు వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.

ఘనంగా అనంత పద్మనాభ చతుర్దశి పూజలు







ప్రత్యేక అలంకరణలో రణమండల ఆంజనేయస్వామి, ర్యాలీగా వస్తున్న ఆంజనేయస్వామి దీక్షాధారులు, అనంత పద్మనాభం వ్రతం చేస్తున్న బ్రాహ్మణులు

ఆదోని అర్బన్: అనంత పద్మనాభ చతుర్దశి సందర్భంగా పట్టణంలోని రణమండల కొండలో వెలసిన శ్రీ రణమండల ఆంజనేయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి సేవా సమితి సభ్యుడు వీరస్వామి ఆధ్వర్యంలో రణమండల ఆంజనేయస్వామికి ప్రతి భక్తుడి చేత పాలాభిషేకం చేయించారు. అనంతరం 108 లీటర్ల పాలతో ఆంజనేయస్వామికి క్షీరాభిషేకం చేశారు. ఫల పంచామృతాభిషేకం, పూల అలంకరణ, సింధూరసేవ, నైవేద్యం, మహామంగళ హారతి తదితర ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తి పాటలతో భజనలు చేశారు. పల్లకీసేవ, రథోత్సవం నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. 41 రోజులు దీక్ష చేపట్టిన ఆంజనేయస్వామి దీక్షాధారులు ఆయా కాలనీల్లో జ్యోతిర్ముడి కట్టుకుని ర్యాలీగా కొండకు చేరుకున్నారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దీక్షను విరమించారు.

మంగరాయ సన్నిధిలో..

పట్టణ సన్నిధిలోని మంగరాయ కాలనీలో వెలిసిన మంగరాయ ఆంజనేయస్వామి ఆలయంలో అనంత పద్మనాభ వ్రత పూజలు జరిగాయి. ఆలయ మేనేజర్ కొప్రేష్ ఆధ్వర్యంలో విష్ణువుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకీసేవ చేపట్టారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ భక్తులు పాల్గొన్నారు.

కులాల ఐక్యతే దేశాభివృద్ధికి సూచిక



ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డికి నివేదికను అందజేస్తున్న దృశ్యం

పెద్దకడబూరు : కులాల ఐక్యతే దేశాభివృద్ధికి సూచన అని బీఎస్‌ఎస్ చీఫ్ హైకోర్టు అడ్వకేట్ కాకర్ల చంద్రశేఖర్, రాష్ట్ర అధ్యక్షుడు అమరేష్ అన్నారు. మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో గత వారంలో దళిత మహిళ గోవిందమ్మపై జరిగిన దాడికి వారు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ నిరంజన్‌రెడ్డిని కలసి ఆధారాలతో కూడిన నివేదికను అందజేశారు. వారు మాట్లాడుతూ దళిత మహిళపై జరిగిన దాడిని నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలన్నారు. ఈ ఘటనను కేవలం మానవీయ కోణంలోనే చూడాలని, కులాల ఆధారంగా నవ సమాజాన్ని నిర్మించలేమన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

గోనెగండ్ల : పెద్దకడబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ గోవిందమ్మను కొట్టిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు మహాదేవ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కుమారస్వామికు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దినేష్, నాగేష్, చంద్రశేఖర్, నరసింహుడు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

ఆదోని సెంట్రల్: ప్రభుత్వం పీఆర్‌సీ ఇవ్వడానికి సమయం పడుతుంది కనుక మధ్యంతర భృతిని ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వ ఉపాధ్యక్షుడు రఘురామయ్య కోరారు. మంగళవారం ప్రాంతీయ ఏపీటీఎఫ్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వై.ముత్తన్న అధ్యక్షతన నాయకుల సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ బకాయిలను కూడా విడుదల చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహించ కుండా తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, హనుమంతరెడ్డి, గోపీనాయక్, బీరప్ప, సంగమేశ్వర్, భీమ్ రెడ్డి, నల్లన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సాయం



మృతుని భార్య ఆదిలక్ష్మికి నగదు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కోసిగి: మండల కేంద్రం కోసిగిలోని బుళ్ళోలి వీధిలో నివాసం ఉంటున్న వైఎస్సార్ సీపీ కార్యకర్త బలకుంద కోసిగయ్య (52) రైలు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీ మోహన్ రెడ్డి మృతుని కుటుంబానికి ఫోన్ చేసి సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే తరుపును వైఎస్సార్ సీపీ మండల నాయకుడు, ఎంపీపీ ఈరన్న మృతుని భార్య ఆదిలక్ష్మికి రూ.10వేలు నగదును అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ.. కోసిగయ్య గత ఎన్నికల్లో దగ్గరుండి ఎమ్మెల్యే గెలుపు కోసం ఆయన కుటుంబ సభ్యులతో పాటు శాయశక్తుల పనిచేశారని గుర్తు చేశారు. ఆ కుటుంబానికి రాంపురం రెడ్డి సోదరులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని భరోసా కల్పించారు. ధైర్యంగా ఉండాలని పిల్లలను బాగా చదివించాలని సూచించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గూటెన్న, చిన్నా, బుజ్జి, శివ, నాడుగేని వీరేష్ ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

నందవరం : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతయని, అందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించుకోవాలని కేజీబీవీ ప్రిన్సిపాల్ శైలజ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయం ఆవరణలో ఎన్‌ఆర్ ఈజీఎస్ ఏపీఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అమ్మ కోసం ఒక్క మొక్క కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఆమె మాట్లాడుతూ..జీవకోటి మనుగడకు చెట్లే ప్రాణధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ భీమన్న, టీపీ సువర్ణలత, ఎఫ్‌ఏ శివ, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

ఆదోని సెంట్రల్: రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డీఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ డిమాండ్ చేశారు. మంగళవారం జరిగిన డీఎస్‌ఎఫ్ కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ చాల మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్‌మెంట్ రాక, ఫీజులు చెల్లించ లేక చాల మంది విద్యార్థులు విద్యకు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. సమావేశంలో డీఎస్‌ఎఫ్ నాయకులు నవీన్, వినీల్ రాజ్ కుమార్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వసూళ్లను అరికట్టండి

కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళం మంజునాథ్ గ్యాస్ ఏజెన్సీలో అక్రమ వసూళ్లను అరికట్టాలని కోరుతూ వినియోగదారుడు మల్లికార్జున మంగళవారం గ్యాస్ ఏజెన్సీ కార్యాలయం వద్ద సిబ్బందితో వాగ్వాదానికి దిగాడు. గ్యాస్ సిలండర్లను డోర్ డెలివరీ తీసుకుని రావాలన్న నిబంధనలు ఉన్న సిలెండర్ ధర రూ.873 ఉండగా 900వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సిలెండర్ బుక్ చేసిన నాల్గు రోజులకు కూడా రావడం లేదని, డెలివరీ బాయ్‌కి రూ.1000 చెల్లిస్తే ఎలాంటి ఓటీపీ లేకుండా సిలెండర్ ఇస్తున్నారని ఆరోపించాడు.

రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న యువకుడిని అభినందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

ఆదోని అర్బన్: ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళవారం పట్టణంలోని పాండురంగస్వామి కల్యాణ మండపంలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు కునిగిరి నీలకంఠ హాజరయ్యారు. శిబిరంలో 75 మంది కార్యకర్తలు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌జైన్, ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్, జిల్లా కార్యదర్శి రమాకాంత్, మలేకర్ శ్రీనివాసులు, జింద్ సాయి పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను మానుకోవాలి

ఎమ్మిగనూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించడం మానుకోవాలని ఆర్‌పీఎఫ్ జిల్లా కార్యదర్శి ఖాజ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 17 నూతన మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించేందుకు ఎన్‌ఎంసీకి లేఖ రాయడం దారుణమన్నారు. రాయలసీమలోని పులివెందుల మెడికల్ కళాశాలలో 50 సీట్లు రద్దు చేయాలని లేఖ పంపడం శోచనీయమని, దీంతో రాయలసీమ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. నాయకులు మధు, గోపాల్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో స్వచ్ఛత భాగం కావాలి

- చిన్న వయస్సు నుంచే స్వచ్ఛతను అలవర్చుకోవాలి
- ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్



స్వచ్ఛతాహి సేవా ర్యాలీలో ఎమ్మెల్యే, సబ్‌కలెక్టర్, చైర్‌పర్సన్, కమిషనర్, అధికారులు

ఆదోని రూరల్: మనిషి జీవితంలో స్వచ్ఛత అనేది ఒక భాగం కావాలని ఆదోని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం మండిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా-2024 కార్యక్రమంలో పాల్గొన్నారు. సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే స్వచ్ఛతను అలవర్చుకోవాలన్నారు. మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటేనే ఎలాంటి అనారోగ్యాలు రావన్నారు. విద్యార్థి దశలోనే స్వచ్ఛతను పాటించి చుట్టుపక్కల ఉన్న వారికి కూడా అవగాహన తెలియజేయాలన్నారు. విద్యార్థులతో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. అంతకముందు పాఠశాల ఆవరణలో తల్లి పేరుతో సబ్‌కలెక్టర్ మొక్కను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గీతావాణి, ఏపీడీ లోకేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆదోనిలో స్వచ్ఛతాహీ సేవా ర్యాలీ

ఆదోని టౌన్: స్వచ్ఛతాహీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదోని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ అనుపమ ఆధ్వర్యంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత, అధికారులు, అంగన్‌వాడీలు భారీ ఎత్తున ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అక్కడి నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు ప్రదర్శనగా వెళ్లి తిరిగి భీమాస్ సర్కిల్‌కు, మున్సిపల్ క్రీడా మైదానానికి చేరుకున్నారు.

ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

కౌతాళం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని మన గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుదామని ఎంపీడీఓ సుబ్బరాజు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన కౌతాళంలో మంగళవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి శివప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు. కన్నడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, గ్రామ పెద్దలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ సర్కిల్‌లో మానవాహారంగా ఏర్పడ్డారు.

కోసిగి: మేజర్ గ్రామ పంచాయతీ కోసిగిను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ అయ్యమ్మ సూచించారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకు పంచాయతీ సిబ్బంది, నాయకులు, మహిళలచే స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ చేపట్టారు.



ఎమ్మిగనూరులో ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పరిసరాల పరిశుభ్రతే మన ధ్యేయం

పెద్దకడబూరు : పరిసరాల పరిశుభ్రతే మనందరి ధ్యేయం కావాలని ఎంపీడీఓ జనార్దన్, సర్పంచ్ రామాంజినేయులు సూచించారు. స్వచ్ఛతాహీ సేవ - 2024 కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక(మెయిన్) పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. స్థానిక బస్టాండ్ ఆవరణం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు రోడ్డును శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు.

ప్లాస్టిక్ వినియోగంతో నష్టాలే ఎక్కువ

ఎమ్మిగనూరుటౌన్: ప్లాస్టిక్ వినియోగంతో నష్టాలే ఎక్కువని, దీంతో పర్యావరణం దెబ్బతింటుందని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి అన్నారు. స్వచ్ఛతాహీ సేవలో భాగంగా మంగళవారం మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ సర్కిల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా స్థానిక ఆర్టీసీ డిపోలో మేనేజర్ అమర్నాథ్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ నీరజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.



పాఠశాలలో ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

అ'పూర్వ' సమ్మేళనం

ఆదోని అర్బన్: పట్టణంలోని సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్‌లో మంగళవారం 2004-2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. ఎక్కడో స్థిరపడిన వారందరూ ఒక్కచోట చేరుకుని గత అనుభవనాలను గుర్తు చేసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 20 సంవత్సరాల తర్వాత అందరూ పాఠశాలలో మధుర స్మృతులను స్మరించుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జార్జ్ ఫాదర్, ఫాదర్ డేవిడ్, కేశవయ్య, మారెన్న, ఎల్.కె.చిన్నప్ప, ప్రతాప్‌రెడ్డి, థామస్, శాంతగ్రేస్, శామ్యూల్, పూర్వ విద్యార్థులు యువరాజ్, విష్ణు, హేమాద్రి, రాజు, నాగరాజు, అశోక్, రాజేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.